విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

నేడు జిల్లాలోకి సీపీఐ బస్సుయాత్ర

విశాలాంధ్ర-ఉయ్యూరు: సీపీఐ ఆధ్వర్యంలో తలపెట్టిన బస్సుయాత్ర ఈ నెల 25న జిల్లాలోకి ప్రవేశిస్తుందని, యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి తాతయ్య పిలుపునిచ్చారు. బస్సుయాత్ర సందర్భంగా గురువారం కరప్రతాల ప్రచారం నిర్వహించి, ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సీపీఐ పెనమలూరు నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు మాట్లాడుతూ 'రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో సీపీఐ బస్సుయాత్ర జరుగుతుందని, ఈ కార్యక్రమంలో సీపీఐ శ్రేణులు పాల్గొని బస్సుయాత్ర జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తాడిగడప సెంటర్‌లో అంబేద్కర్ ఆటోడ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. చల్లపల్లిలో జరిగే బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని యూనియన్ అధ్యక్షులు ఎం జోజిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేష్ గంటా, దేవదాసు, వీరబత్తిన బుజ్జిబాబు, బసరాజు అప్పారావు, గుంజా ప్రకాష్ రాజ్, గొడవర్తి రవిచంద్ర, షేక్ రఫీ పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : 'రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి' నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్న బస్సుయాత్రలో భాగంగా ఈ నెల 25న మచిలీపట్నంలోని లక్ష్మీటాకీస్ సెంటర్లోని ఎన్‌కన్వెన్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. సీపీఐ బస్సుయాత్ర జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై లక్ష్మీ టాకీస్ సెంటర్లో గల ఎన్.కన్వర్షన్ హాల్లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ, ప్రముఖ రాజకీయ ఆర్థిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మతిన్, చలసాని అజయ్ కుమార్, ముప్పాళ్ళ సుబ్బారావు ప్రముఖులు పాల్గొంటారని రామారావు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, మోదుమూడి నాగరాజు, కరపాటి సత్యనారాయణ, యర్రంశెట్టి ఈశ్వరరావు, మహిళా సమాఖ్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, ఓడుగు చైతన్య కుమార్, బలగం బాబి తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద అధ్యాపకులకు రెన్యువల్

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా ఐడెంటిఫైడ్ కళాశాల మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో 2023-24 విద్యాసంవత్సరానికి కాంట్రాక్టు లెక్చరర్ల రెన్యువల్ ప్రక్రియ పూర్తయినట్లు ఐడెంటిఫైడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి మొవ్వలో గురువారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమం మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్, రెన్యూవల్ కమిటీ కార్యాలయంలో కృష్ణడిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్, మరియు అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో నిర్వహించామని ఆమె తెలిపారు. జిల్లాలోని నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలైన మొవ్వ, అవనిగడ్డ, బంటుమిల్లి, పామర్రు లకు సంబంధించి 8 మంది కాంట్రాక్టు లెక్చరర్ల రెన్యువల్ పూర్తయిందని అన్నారు. రెన్యువల్స్ పూర్తయిన ఆ లెక్చరర్లు ఈరోజు అగ్రిమెంట్ రాసివిధులకు హాజరవుతారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రెన్యువల్ కమిటీ సభ్యులుగా ఉన్న ఆయా కళాశాలల ప్రధాన చార్యులు డాక్టర్ ఉమారాణి (అవనిగడ్డ), డాక్టర్ ఎం జగన్ మోహన్ రావు (బంటుమిల్లి), డాక్టర్ శ్రీనివాసరావు (పామర్రు)లు, కాంట్రాక్టు లెక్చరర్స్ తనతో పాటు పాల్గొన్నారని ఆమె వెల్లడి చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ను శాలువాతో సత్కరించారు.

రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని దోసపాడు ఎంపీటీసీ చిగురుపాటి అశోక కుమారి మండలంలోని ఏకగ్రీవంగా ఎన్నికైన ఒకే ఒక్క ఎంపీటీసీ సభ్యురాలుగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ దూళ్లవానిగూడెంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ నిధులతో నిర్మించినట్లు, పాములపాడులో రూ 10 లక్షలతో సిసి రోడ్లు నిర్మించినట్లు, ఎంపీ బాలసౌరి నిధులు రూ 10 లక్షలతో సిసి రోడ్లు నిర్మించినట్లు, మండల పరిషత్ నిధులు రూ 7 లక్షలతో గ్రావెల్ రోడ్లు నిర్మించినట్లు ఎంపీటీసీ గురువారం తెలిపారు. దూళ్ల వానిగూడెంలో ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాల భవనమునకు రూ 20 లక్షలు నిధులతో నిర్మాణం కొరకు ప్రణాళిక తయారు చేసినట్లు ఆమె వివరించారు. అలాగే దోసపాడు గ్రామంలో వ్యవసాయ నిమిత్తం రైతులకు జలకళ నిధులతో నాలుగు బోర్లు నిర్మించినట్లు ఆమె తెలిపారు.

బార్లపూడిలో 'స్వమిత్ర' సర్వే

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి సచివాలయ పరిధిలోని బార్లపూడి గ్రామంలో స్వమిత్ర సర్వే నిర్వహిస్తున్నారు. జగనన్న శాశ్వత భూహక్కు... భూ రక్ష కార్యక్రమంలో భాగంగా రోబర్ తో సర్వే నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి భవాని పర్యవేస్తున్నట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి వినోద్‌కుమార్ గురువారం వెల్లడించారు బార్లపూడి దళిత వాడలో 300కు పైగా ఇళ్ళుఉన్నాయని, వాటితో పాటు ఖాళీ స్థలాలను సైతం సర్వే నిర్వహించి స్థల యజమానుల వివరాలను నమోదు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఇస్లావత్ భవాని, సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శి కే ఆంజనేయులు, సర్వేయర్ బీఆర్ఎస్ ప్రసాద్ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు, పాల్గొన్నారు.

ఓటర్ జాబితా తనిఖీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని 19 గ్రామ పంచాయతీ పరిధిలో ఓటర్ జాబితా సర్వే ఈనెల 21వతేదితో ముగిసిన సందర్భంగా జాబితా ఫైనల్ విషయమై మండల బిఎల్ఓ సూపర్వైజర్లతో తహసిల్దార్ వరికూటి నాగభూషణం గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో పేరు తప్పు, ఇంటి నెంబర్ మార్పు, మృతులైన ఓటర్ల తొలగింపులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో ల సూపర్వైజర్లు వెంకట్, రత్న రావు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-చల్లపల్లి : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమనీ, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులతోపాటు యువత అవగాహన కలిగి ఉండాలని చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పివి. మాధవేంద్రరావులు తెలిపారు. బాల్య వివాహాలకు వ్యతిరేఖంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చల్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం స్థానిక నారాయణరావునగర్‌లోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో సమావేశం నిర్వహించి బాలికలకు అవగాహన కల్పించారు. యువకునికి 21 సంవత్సరాలు, యువతికి 18 సంవత్సరాలు నిండనిదే వివాహం జరపటం చట్టవిరుద్ధమనీ, నిర్ణీత వయసు రాకుండా వివాహాలు జరిపితే పెండ్లి కుమారుడు, తల్లిదండ్రులతోపాటు సహకరించిన వారిపైనా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. బాల్యవివాహం చేసుకోవటం ద్వారా యువతి ఎన్నో ఆరోగ్యసమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ఈ విషయమై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థినిలు తీసుకోవాలనీ, బాల్యవివాహాలకు అంగీకరించవద్దని సూచించారు. ఈ సమావేశంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి విశాల, మహిళా పోలీసులు సైకం నాగలక్ష్మి, వేమూరు లావణ్య, అంగన్వాడీ కార్యకర్త ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

విశాలాంధ్ర-గుడివాడ : గుడ్లవల్లేరు మండలంలోని మండల పరిషత్ పాఠశాలలో గురువారం రెండవ తరగతి విద్యార్థి లంక కార్తీక్(8) విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. సేకరించిన వివారల ప్రకారం మండల పరిషత్ పాఠశాలలో రెండో తరగతి విద్యార్థి లంక కార్తీక్ మధ్యాహ్న భోజనం చేసి ప్లేట్లు కడుక్కునేందుకు చేతి పంపు వద్దకు వెళ్లాడు ఈ క్రమంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు పోలీసులు కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : నూరు శాతం అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చడమే నవరత్నాలు- ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నుండి వర్చువల్ గా ప్రారంభించిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి నవరత్నాలు-ద్వైవార్షిక మంజూరు కార్యక్రమం విసీలో పాల్గొని, అనంతరం జిల్లాలో వివిధ పథకాల కింద 4272 మంది లబ్ధిదారులకు రు.6.68 కోట్ల రూపాయల ఆర్థిక సాయం పంపిణి గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ తో మొబైల్ నెంబరు లేదా ఆధార్ తో బ్యాంకు ఖాతా అనుసంధానం కాకపోవడం, ఏదేని సకాలంలో ధ్రువపత్రం సమర్పించకపోవడం తదితర కారణాలతో ప్రభుత్వ పథకాల లబ్ధి అందని వారిని మరల పరిశీలించి అర్హత మేరకు ఏడాదికి రెండుసార్లు లబ్ధి చేకూర్చడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా జిల్లాలో మొత్తం 4272 మంది లబ్ధిదారులకు 6.68 కోట్లు వివిధ పథకాల కింద ఆర్థిక సాయం పంపిణీ చేసినట్లు తెలిపారు. జగనన్న అమ్మఒడి క్రింద 395 మంది లబ్ధిదారులకు 59.25 లక్షలు, జగనన్న చేదోడు క్రింద 1125 మంది లబ్ధిదారులకు1.12 కోట్లు, ఈ బీసీ నేస్తం క్రింద 251 మంది లబ్ధిదారులకు 37.65 లక్షలు, నేతన్న నేస్తం పథకం కింద 15 మంది లబ్ధిదారులకు 3.60 లక్షలు, మత్స్యకార భరోసా క్రింద 36 మంది లబ్ధిదారులకు 3.60 లక్షలు, జగనన్న విద్యా దీవెన క్రింద 862 మంది విద్యార్థుల 631 మంది తల్లులకు 1.51కోట్లు, జగనన్న వసతి దీవెన కింద 604 మంది విద్యార్థుల 582 మంది తల్లులకు 55.84 లక్షలు, ఇన్పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పంట రుణాలు 479 మంది రైతులకు 69.47 లక్షలు, వైయస్సార్ ఆసరా క్రింద 80 గ్రూపులలో 758 మంది సభ్యులకు 1.74 కోట్లు కలిపి మొత్తం 4272 మంది లబ్ధిదారులకు 6.68 కోట్లు పంపిణీ గావించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, డి ఎల్ డి వో సుబ్బారావు, డిఆర్‌డి ఎ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్, డీఈవో తహెరా సుల్తానా, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, మత్స్య శాఖ జేడి ఎన్ శ్రీనివాసరావు, ఈడి బీసీ కార్పొరేషన్ ఏ శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

నూతన టెక్నాలజీతో
ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర-గుడివాడ : నేటి సమాజంలో కొత్త టెక్నాలజీతో పుట్టిన గడ్డపైనే ప్రజలకు వైద్యం అందిచేందుకు, తండ్రి పేరును నిలబెట్టేందుకు నూతన అసుపత్రిని ప్రారంభించిన ప్రముఖ వైద్యులు పెరుమాళ్ళు సందీప్ అభినందనీయుడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), వైద్యులు ఎల్.ఎన్‌రాజులు అన్నారు. గురువారం స్థానిక గౌరిశంకరపురంలోని సాయి శ్రీయాన్ కిడ్నీ అండ్ స్కిన్‌కేర్ సెంటర్ ఆసుపత్రిని బెంగుళూరు బ్లుబ్లిస్ ఆసుపత్రి చైర్మన్, మెడికల్ కాళాశాల ప్రోఫిసర్ డాక్టర్ ఎల్.ఎన్ రాజు, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణలతో కలసి ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రజలకు అధునాతన వైద్యం కోసం ఇతర ప్రాతాలకు వెళ్ళి చూపించుకోవండం ఎంతో కష్టతరం అవుతున్న రోజుల్లో ఉన్నత చదువులు చదివి ఇతర దేశాలలో స్థిరపడే రోజుల్లో ప్రముఖ వైద్యుల పెరుమాళ్ళు కేశవరావు కుమార్డు గుడివాడలో అధునాతన ఆసుపత్రిని నెలకోల్పడం అభినందనీయమన్నారు. ప్రజలకు మంచి వైద్యం అందించి వారు మన్ననలు పొందలన్నారు. ఈ కార్యాక్రమంలో ఐఎంఎ గుడివాడ శాఖ అధ్యక్షులు పాలడుగు వెంకట్రావ్, కార్యదర్శి పిన్నమనేని శ్రీరామకృష్ణప్రసాద్, వైద్యులు మాంగటి శ్రీనివాస్, పెరుమాళ్ళు సుగుణ, శ్రీభవ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం విషాదం
నీటి గుంటలో పడి మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: కపిళేశ్వరపురం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం నుండి అదృశ్యమైన పేటేటి ప్రిన్స్‌బాబు (2) కనపడట లేదంటూ తండ్రి సోమేశ్వరరావు ఫిర్యాదుతో స్థానికస్టేషన్‌లో కేసు నమోదైంది. గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్,సి.ఐ.చలపతి రావు, ఎస్ఐ సత్యనారాయణ దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానికుల సమాచారంతో బాలుడు పక్కనే ఉన్న నీటి గుంటలో పడి మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు దుఃఖసముద్రంలో మునిగి పోయారు. అభం శుభం తెలియని చిన్నారులు లను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని డీఎస్పీ శ్రీకాంత్ అన్నారు. ఊరు ప్రజలందరూ ప్రిన్స్ మృత దేహం చూచి కంట నీరు పెట్టుకున్నారు.ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా మృతిని తల్లిదండ్రుల ను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు.

ఆహా క్యాంటీన్‌తో మహిళలకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలకు ఆర్థిక చేయూతను అందించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తుందని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)లు అన్నారు. గురువారం పాత మున్సిపల్ కార్యాలయ సెంటర్లో మెప్మా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్ పథక స్టాళ్లను ఎంపీ వల్లభనేని బాలశౌరి,ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లలోని ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహా క్యాంటీన్ నిర్వహణకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులు పూర్తి నాణ్యతతో తయారుచేసి ఆహా క్యాంటీన్లో అందుబాటులో ఉంచిన ఆహార పదార్థాలను ప్రజలు ఒకసారి రుచిచూసి, ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యువజన విభాగాపు అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, మహిళా సంఘం అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, వైసిపి నాయకులు వెంపటి సైమన్, తోట శివాజీ, జోగా నాగేశ్వరరావు, అద్దేపల్లి పురుషోత్తం,మెప్మా సీఎంఎం శ్రీధర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రోత్సాహం మరువలేనిది : వెనిగండ్ల

విశాలాంధ్ర- గుడివాడ : ప్రజా సమస్యలపై అధికార పార్టీను నిలదీస్తూ తాను లేవనెత్తిన అంశాలపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇస్తున్న ప్రోత్సాహం మరింత ఉత్తేజాన్ని నింపిందని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. గురువారం విజయవాడలోని చంద్రబాబు స్వగృహంలో ఆయనను కలిసి ఉమ్మడి కృష్ణా జిల్లాలో లోకేష్ యువగళం పాద యాత్ర, లోకేష్ బహిరంగ సభ దిగ్విజయంగా జరిగిన విషయాన్ని వివరించారు. ఇటీవల భారీవర్షాలకు నియోజకవర్గంలోని రైతాంగం ఎదుర్కొన్న సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళారు. రైతాంగ సమస్యలపై స్పందించిన తీరుకు చంద్రబాబు తనను అభినందించినట్లు వెనిగండ్ల రాము తెలిపారు. ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాలని, ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవాలని సూచించారన్నారు.

28 వరకు కొన్ని ప్రాంతాల్లో
విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-గుడివాడ : రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల నిమిత్తం పట్టణంలోని లక్ష్మీనగర్‌కాలనీ, బ్యాంకు కాలనీ, ఆర్‌టిసి కాలనీ, చౌదరి పేట, భీమవరం రైల్వే గేటు నుండి బందరు రైల్వే గేటు వరకు ఈ నెల 28వ తేదీ వరకు ప్రకటించిన విధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతందని ఏపిసిపిడిసిఎల్ డి.ఇ.ఇ. టి.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని స్పష్టం చేశారు.

పాఠశాల, కళాశాలల వద్ద పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు నిషేధం

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లా ఎస్పీ పి జాషువా ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజారోగ్య శాఖ- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మార్గనిర్దేశంలో కృష్ణాజిల్లా పోలీసులు బహిరంగ ప్రదేశంలో ధూమపానం చేసే వారిపై అడిషనల్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్ అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం రాష్ట్ర ప్రజా ఆరోగ్య శాఖ సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జిల్లా పోలీసు సమావేశపు హాలులో జిల్లాలోని పోలీసు అధికారులందరికీ సమగ్ర శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలకి 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టాన్ని ప్రభావంతంగా అమలు చేయదానికై ప్రతి పోలీసు అధికారి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. పొగాకు సంబంధిత వ్యాధుల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 48 వేల మరణాలు సంభవిస్తున్నాయని పైన నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు పోలీసు అధికారులకు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో సహాయపడుతుందని ,కాట్పా చట్టం లోని సెక్షన్ 6 (బి) ప్రకారం విద్యాసంస్థలకి 100 యార్డులు (300 ఫీట్ల) పరిధిలో పొగాకు విక్రయించడం నిషేధం అని ఆయన తెలిపారు. పెద్ద వయస్కుల వారు పొగాకు వ్యసనపు విషపు కోరల్లో చిక్కుకున్నప్పటికీని, పిల్లల్ని పొగాకు వ్యసనపరులు కాకుండా రక్షించడం, వాళ్ళని పొగాకు ఉత్పత్తులకు అలవాటు కాకుండా నిరోధించడం మన కర్తవ్యం అని ఆయన తెలియజేశారు. వాయిస్ ఆఫ్ టొబాకో వీక్టిమ్స్ పాట్రన్ మాట్లాడుతూ పొగాకు వాడకం వల్ల కలిగే తీవ్ర పరిణామాలను గురించి అన్ని రకాల క్యాన్సర్లలో 40 శాతం పొగాకు వల్లనే వస్తుందని మరియు 90% నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు నేరుగా పొగాకు ఉత్పత్తుల వాడకం వల్లనే కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. జువైనల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం ఎవరైనా మత్తు కలిగించే పదార్థాలు లేదా మద్యం లేదా పొగాకు ఉత్పత్తులు లేదా సైకోట్రోపిక్ పదార్థాన్ని కలిగిన ఉత్పత్తులని తగిన అర్హత కలిగిన వైద్యుల ఆదేశానుసారం తప్ప ఇంకా ఏ ఇతర సందర్భాల్లోనైనా పిల్లలకు ఇచ్చిన లేదా ఇవ్వడానికి కారణమైనా వారికి ఏడేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది మరియు లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధించబడుతుంది. ఈ ప్రయత్నాలకు అనుగుణంగా ఎస్పీ గారు గారు కృష్ణాజిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో "నో స్మోకింగ్" బోర్డులను వెంటనే ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. ప్రశాంత్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి పోలీస్ అధికారులు, రాష్ట్ర -జిల్లా స్థాయి వైద్యశాఖ అధికారులు, సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

SESHADRI RAO
GUDLAVALLERU ENGINEERING COLLEGE
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521 356, Krishna District, A.P.
Ph: 08674-273737/273888, 274649, Fax No.08674-273957
Sponsored by AANM& VVRSR Educational Society, Gudlavalleru
(A Non-Minority private unaided Institution)

Notification for Admission into 1st B.Tech under
Category B - Non-NRI seats for Academic Year 2023-24

Applications for admission into **1st Year** of the following **B.Tech** course under **Category B - Non-NRI seats** and unfilled NRI quota seats (converted to Non-NRI) may be obtained from the college office or downloaded from the college website **www.gecgudlavalleru.ac.in** on or before **06-09-2023**

Category B - Non-NRI Seats and unfilled NRI Quota:
CE-18, EEE-36, ME-18, ECE-72, CSE-72, IT-72, AI&DS-54, IoT-36, CSE(AI&ML)-36

Filled in applications along with copies of relevant certificates should be submitted in the college office on or before **06-09-2023** by paying the registration fee of **Rs.1,000/-**/ Non-NRI EAPCET/JEE not appeared/Not Qualified **Rs.1,200/-** in the form of cash or D.D. The eligibility and admission will be as per the Government Orders. The merit list will be placed on college Notice Boards & Website on **12-09-2023**. For other information visit the website.

SRGEC/Advt/2023, dt.25-08-2023 Secretary & Correspondent

హిజ్రాల సమస్యలు పరిష్కరిస్తాం : జేసీ

విశాలాంధ్ర-గుడివాడ : మందపాడు కొత్త కాలనీలో నివాసముంటున్న హిజ్రాల సమస్యలపై జాయింట్ కలెక్టర్ అపారాజితసింగ్ గురువారం అరాతీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిజ్రాల సమస్యలను తెలుసుకొని వారికి అవసరమైన పరిష్కారాలను వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు సిబంది పాల్గొన్నారు.

విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలి

విశాలాంధ్ర-గుడివాడ : విద్యార్థులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటించాలని ఎస్ఎఫ్ఐ గుడివాడ పట్టణ కార్యదర్శి ఎస్. సమీర్ అన్నారు. గురువారం షాహిద్ రాజ్ గురు యొక్క 115వ జయంతిని పురస్కరించుకుని పురస్కరించుకొని స్థానిక రిషి కాలేజ్, ఏజీకే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజ్ గురు జీవిత విశేషాలను సెమినార్ రూపంలో విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్‌గురు వంటి వీరుల త్యాగ ఫలితామే నేడు మనం స్వాతంత్రం రూపంలో ఊపిరి పీల్చుకుంటున్నామన్నారు. విద్యార్థులకు ఎటువంటి అన్యాయం జరిగినా సహించేది లేదని ప్రభుత్వాన్ని సమీర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్యామ్, సుందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయంపై సంబరాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ: చంద్రయాన్ 3 విజయం ప్రతి ఒక్క భారతీయుడు గర్వించదగ్గ విషయం అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చంద్రయాన్ 3 విజయవంతం కావటానికి కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు అందరికీ అవనిగడ్డ నియోజకవర్గం ప్రజలు తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రయాన్ 3 విజయంతో ఒక భారతదేశంలోనే కాక ప్రపంచ దేశాల లో ఉన్న భారతీయులందరూ సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. చంద్రయాన్ 3 విజయవంతం అవటానికి కృషి చేసిన శాస్త్రవేత్తలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గం లోని ప్రజలందరూ కలిసి సంతకాలు చేసి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇంచార్జ్ నరసింహారావు, అవనిగడ్డ, నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు గారు, అవనిగడ్డ డిఎస్పి మురళీధర్, మండల ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కదంతొక్కిన ఎర్రదండు

జిల్లాలో 'రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి' సీపీఐ బస్సుయాత్రకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-మైలవరం : జిల్లాలో సీపీఐ బస్సుయాత్రకు ఘనస్వాగతం పలికారు. 'రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి' నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఈనెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్న బస్సుయాత్ర ఏలూరు జిల్లా నూజివీడు నుంచి గురువారం ఎన్టీఆర్ జిల్లాలోని రెడ్డిగూడెంలో సీపీఐ శ్రేణులు ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన భారీ ఎరుపు రంగు జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగసభకు మండలం నుంచి భారీగా హాజరయ్యారు. అనంతరం మైలవరం నియోజకవర్గంలో కీర్తిరాయునిగూడెం, గణపవరం అడ్డరోడ్డు, వెల్వడం, మైలవరం బైపాస్‌రింగ్ సెంటర్‌లో మండలంలోని కనిమెర్ల, పోరాటనగర్, మైలవరానికి చెందిన పార్టీ కార్యకర్తలు అభిమానులు మరియు తిరువూరు నియోజకవర్గ పరిధిలోని గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, తదితర మండలాల సీపీఐ నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది పాల్గొన్నారు. సీపీఐ జిందాబాద్, రాష్ట్రాన్ని రక్షించుకుందాం-దేశాన్ని కాపాడుకుందాం, అనే నినాదాలతో సీపీఐ బస్సుయాత్రలో విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణను పూలమాల వేసి నినాదాలు హోరెత్తించారు. అనంతరం భారీ బైక్, ఆటో ర్యాలీతో మైలవరం పట్టణం అంతా సీపీఐ జిందాబాద్ అంటూ నినాదాలు బస్సుయాత్రతో ర్యాలీని నిర్వహించి ప్రచార జాత, బస్సుయాత్రను జి కొండూరు మండలానికి చేరుకుంది. వెంకటాపురం, చెవుటూరు, జి కొండూరు, కట్టుబడిపాలెం, ఐడిపి, శాంతినగర్, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మీదుగా విజయవాడ ధర్నా చౌక్‌కు చేరుకుంది. ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశించిన దగ్గర్నుండి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఎర్రజెండాలతో సీపీఐ కార్యకర్తలు అడుగడుగునా నీరాజనం పలికారు.

ఇబ్రహీంపట్నం వద్ద అనూహ్య స్పందన

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ నాయకత్వంలో చేపట్టిన బస్సుయాత్రకు ఇబ్రహీంపట్నం మండలంలో అనూహ్యస్పందన లభించింది. ప్రతి గ్రామంలోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలతో విసుగెత్తిన ఎన్టీఆర్ జిల్లా ప్రజలు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణకు నీరాజనాలు పలికారు. ప్రతి మండల కేంద్రంలోనూ ఆయా చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన ఎర్రసైన్యం ను చూసిన మండల కేంద్రాలలోని ప్రజలు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ధోరణి సీపీఐ మొదట నుండి అవలంభిస్తోందని, నిత్యం ప్రజలతో మమేకమై దేశీయ, రాష్ట్రీయ, స్థానిక సమస్యలపై పోరాడటంలో సీపీఐ ఎప్పుడు ఉంటుందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

బస్సుయాత్రకు బెజవాడలో ఘన స్వాగతం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రాన్ని రక్షించండి. దేశాన్ని కాపాడిండి అనే నినాదంతో సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర బెజవాడకు చేరుకుంది. గురువారం భవానీపురం వెంకటేశ్వర ఫౌండ్రీ నగర సమితి ఆధ్వర్యంలో బస్సుకు యాత్రకు ఘన స్వాగతం పలికారు. బాణా సంచా వెలుగులు, ఎర్ర బెలూన్లతో అరుణవర్ణంలోకి మారిన బెజవాడ నగరం. అక్కడి నుండి వందలాది మందితో బైక్ ర్యాలీతో వాడవాడలా కందం కమ్యూనిస్టులు కందం తొక్కారు. వెంకటేశ్వర ఫౌండ్రీ వద్ద నుండి సాగిన ర్యాలీ భవానీపురం జాతీయ రహదారి మీదుగా కుమ్మరిపాలెం సెంటర్ చేరుకుంది. కబేళా, చనమోలు వెంకట్రావు బ్రిడ్జి, పాలఫ్యాక్టరీ, టీపీ రోడ్డు(తమ్మిన పోతురాజు రోడ్డు) చిట్టినగర్, ఎర్రకట్ట, మీసాలా రాజారావు వంతెన మీదుగా ధర్నా చౌక్‌కు చేరుకున్నారు. అడుగడుగునా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, మండల పార్టీ ఇంచార్జ్ కార్యదర్శి బుద్ధవరపు వెంకట్రావు, మండల స్థానిక సభ్యులు షేక్ జిలాని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బనావత్ పెదబాలునాయక్, సీపీఐ నాయకురాలు కారుమూరి రత్నకుమారి, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగూర్‌మీరా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు మండల కార్యదర్శి నృసింహాద్రి వనమాలి, తిరువూరు పట్టణ నగర కమిటీ మాలపాటి ఉదయ్, తిరువూరు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి (కార్పెంటర్) మీరా, సీపీఐ గంపలగూడెం మండల కార్యదర్శి ఉన్నం సాంబశివరావు, రెడ్డిగూడెం మండల పార్టీ కార్యదర్శి అడపా సుబ్బారావు, మండల నాయకులు సగ్గుర్తి కోటేశ్వరరావు, సీపీఐ జి కొండూరు మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి, సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, సీపీఐ విజయవాడ రూరల్ మండల కార్యదర్శి ఉప్పె నరసింహారావు, సీతయ్య, బనావత్ తావ్, లక్ష్మి, బుజ్జి, ప్రసాద్, రాము, వందలాదిమంది సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి చేపట్టిన బస్సు యాత్ర విజయవాడ నగరానికి చేరుకున్న సందర్భంగా పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపింది. అడుగడుగునా పూల 'వర్షం' కురిసింది. పార్టీ, ప్రజాసంఘాల కార్యాల యాల వద్దకు చేరుకోగానే బాణా సంచాతో సందడి చేశారు. ధర్నా చౌక్ వద్ద జరిగిన బహిరంగ సభలో రాయల్ పబ్లిక్ స్కూల్ విద్యా ర్థులు చేసిన నృత్య ప్రదర్శన ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఈ కార్యక్రమం లో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు భార్గవ్, కార్యదర్శి లంకా గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ పోరాటం

విశాలాంధ్ర-నందిగామ: ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరిచేందుకు రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి నినాదంతో సీపీఐ బస్సు యాత్ర నిర్వహిస్తోందని సీపీఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు అన్నారు. విజయవాడలో గురువారం జరిగే భారీ బహిరంగ సభకు నందిగామ నుండి పలు వాహనాల్లో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. నందిగామ రైతుపేట పార్టీ కార్యాలయం నుంచి నాయకులు చుండూరు వెంకట సుబ్బారావు, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, పట్టణ కార్యదర్శి కట్టా చామంతి ఆధ్వర్యంలో పలు వాహనాల్లో విజయవాడ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి అన్నారు. ప్రజల మధ్య కుల మత విద్వేషాలు సృష్టించడం తప్ప పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కేంద్రం చెప్పుచేతల్లో పనిచేస్తుందని నవరత్నాలు ఇస్తున్నామని గోరంత ఇచ్చి మరో రూపంలో కొండంత వసూలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ ప్రజాస్వామ్యం విలువలను మోదీ, జగన్లు పాటించటం లేదన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని వారిని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల పక్షాన పోరాడేందుకు సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టిందన్నారు. ప్రజా సమస్యలపై గొంతెత్తి చెప్పుకునే అవకాశం ఇవ్వకుండా అటు కేంద్ర ప్రభుత్వం నియంత పాలకుల నియమించి పాలన కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రం, దేశంలో రాజకీయాలు భ్రష్టు పట్టాయని కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి పార్టీలు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టుపై రాష్ట్రం ఒక మాట కేంద్రం ఒక మాటతో జాతీయ ప్రాజెక్టు నిర్మాణాన్ని జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు లేకుండా కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళా సంఘాల ఉద్యమాలను నిర్బంధాలతో పీక నొక్కుతుందని ప్రజాస్వామ్యాన్ని కేంద్ర రాష్ట్రాలు మోసం చేస్తున్నాయని అన్నారు. ఈ దుర్భర పరిస్థితుల్లో సీపీఐ బస్సుయాత్రతో ప్రజలకు వివరించి దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవడం రక్షించుకోవడానికి సీపీఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే బాబు, కంభంపల్లిగిరి సివిల్ సప్లై కార్మికులు పాల్గొన్నారు.

చలో విజయవాడకు అనుమతి లేదు

నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు : ఇన్‌ఛార్జ్ సీపీ జీవీజీ అశోక్‌కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) ఈనెల 25న సీఐటీయూ చలో విజయవాడ పిలుపునిచ్చిందని, ఈ కార్యక్రమానికి పోలీసు, ప్రభుత్వం నుండి కానీ అనుమతిలేదని ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ సీపీ జీవీజీ అశోక్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల ఉద్యోగుల సంఘాల (సి.ఐ.టి.యు.) వారు చలో విజయవాడ పేరుతో వివిధ రకాల నిరసన కార్యక్రమాలు విజయవాడ నగరంలో జరుపుటకు పిలుపు ఇచ్చారు. అటువంటి కార్యక్రమాలకు స్థానిక పోలీస్ అధికారుల వద్ద నుండి లేదా ప్రభుత్వం నుండి ఏ విధమైన అనుమతులు లేవు. నగరంలో సెక్షన్ 144 సిఆర్.పి.సి. పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమాల సందర్భంగా విజయవాడ నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని సమాచారం వుంది. కావున నిబంధనలను అతిక్రమించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

శనగపాడు మున్నేరులో గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో శనగపాడు మున్నేరులో గుర్తుతెలియని మృతదేహం స్థానికులు గుర్తించారు. పెనుగంచిప్రోలు ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక శనగపాడు మున్నేరులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందని, అతను నీలి రంగు చొక్కా వేసుకొని ఉన్నాడని, జేబుపై అనీష్ అని పేరు రాసి ఉందని అన్నారు. అ వ్యక్తి వయసు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు ఉంటుందని, ఆనవాళ్లు గుర్తిస్తే పోలీస్‌స్టేషన్‌లో 9440796463ను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

అన్నదానంకు రూ.20,116

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ ఆలయంలో అన్నదానికి జగ్గయ్యపేట పట్టణం చుండూరి వారి వీధి వాస్తవ్యులు పొడుగు శివరామకృష్ణ ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.రమేష్‌నాయుడు సూచనల మేరకు అమ్మవారి నిత్య అన్నదాన ప్రసాదానికి 20,116 వేలు విరాళంగా ఆలయ ధర్మకర్త కోలా రామారావు చేతుల మీదుగా ఇచ్చారు. వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణ మోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జిల్లా కారాగారంలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లా కారాగారంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ గాంధీనగర్‌లోని జిల్లా కారాగారంలో ఖాళీగా ఉన్న మేల్ నర్సింగ్, ఆర్డేర్లీ డ్రైవర్, ఎలెక్ట్రీషియన్, స్వీపర్ పోస్టులను అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మేల్ నర్సింగ్, స్వీపర్ పోస్టులకు నెలకు రూ.12 వేలు, డ్రైవర్, ఎలెక్ట్రీషియన్ పోస్టులకు నెలకు రూ.15 వేలు నెలసరి వేతనంగా చెల్లించడం జరుగుతుందన్నారు. ఇందుకు నోటిఫికేషన్ దరఖాస్తు ఫారం, జత చేయల్సిన ధ్రువపత్రాలు ఇతర వివరాలు వెబ్ సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిబంధనలు ప్రకారం పూర్తి చేసిన దరఖాస్తులను హంసా పాల్ జిల్లా కారాగారం పర్యవేక్షణాధికారి విజయవాడ కార్యాలయంలో ఈనెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అందజేయాలని తెలిపారు.

ది స్వర్ణ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

నెం.జి.3054, గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్: 2572741, 9848924625

బంగారుపు నగల వేలం ప్రకటన

ఈ దిగువ పట్టికలో పేర్కొనబడిన వ్యక్తులు మా వద్ద బంగారు నగలు తాకట్టుపెట్టి అప్పు తీసుకొనియున్నారు. సదరు బాకీలు సకాలములో చెల్లించనందున వాటి బకాయిలు పూర్తిగా చెల్లించి నగలు విడిపించుకోవలసినదిగా మా వద్ద గల చిరునామాకు పలుమార్లు నోటీసులు పంపినను సదరు బకాయిలు చెల్లించనందున ది.28.08.2023 సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు బ్యాంకు ఆవరణలో మా వద్ద తాకట్టులో ఉన్న వస్తువులను వేలము వేసి బకాయిలకు జమచేయబడును. ఇంకనూ ఏమైనా బాకీ మిగిలి ఉన్నయెడల చట్టరీత్యా బాకీదారుల నుండి వసూలు చేయబడును. ఆసక్తి ఉన్నవారు వేలములో పాల్గొనవచ్చును. ఎట్టికారణము చూపకనే వేలము నిలుపుచేయుటకు గాని వేలము ఆఫరు తిరస్కరించుటకు గాని సర్వహక్కులు బ్యాంకు వారిపై ఉన్నవి. పాడుకున్నవారు నగదు వెంటనే చెల్లించవలెను.

క్రమ సంఖ్య	ఋణఖాతా నెంబరు	బకాయిదారునిపేరు	బరువు గ్రాములలో
1	3090	ఎమ్.నగేష్	308

తేది: 24.08.2023

ఎ.వి.రమణ
సి.ఇ.ఓ.

ఈవీ ద్విచక్ర వాహన విభాగంలోకి గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ప్రవేశించింది

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎలక్ట్రిక్ 2, 3 చక్రాల ఎబ్లూ శ్రేణి తయారీదారు గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ భారతదేశపు మొట్టమొదటి కుటుంబ ఇ-స్కూటర్ ఎబ్లూ ఫీయోను విడుదల చేసినట్లు ప్రకటించింది. భారతదేశంలో ఈవీ ద్విచక్ర వాహన విభాగంలో కంపెనీ నుండి వచ్చిన మొదటి ఉత్పత్తి ఇది. ఎబ్లూ ఫియో కోసం ప్రీ-బుకింగ్స్ 15 ఆగస్టు 2023 న ప్రారంభమయ్యాయని డెలివరీలు 23 ఆగస్టు 2023 నుండి ప్రారంభమవుతాయి. సింగిల్ వేరియంట్లో లభించే ఈ స్కూటర్ ధరను వినియోగదారులకు రూ.99,999గా నిర్ణయించారు. కంపెనీ ప్రస్తుతం దేశంలో ఎబ్లూ రోజీ (ఈవీ త్రీ వీలర్- ఎల్ఎస్ఎం), ఎబ్లూ స్పిన్, ఎబ్లూ థ్రిల్ (ఈ-సైకిల్) శ్రేణి సైకిళ్లను. విక్రయిస్తోంది.

నగరంలో ప్రేమ దేశపు యువరాణి చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నగరంలో ప్రేమ దేశపు యువరాణి చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం ప్రమోషన్ లో భాగంగా బందర్ రోడ్డు లోని ఒక హోటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా హీరో యమిన్ రాజ్ మాట్లాడుతూ ఒక అందమైన ప్రేమ కథ ను ప్రేక్షకులకు సరికొత్తగా ఈ చిత్రం ద్వారా చూపించనున్నట్లు తెలిపారు.

నగరంలో మిస్టర్ ప్రెగ్నెంట్ చిత్ర బృందం సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : నగరంలో మిస్టర్ ప్రెగ్నెంట్ చిత్ర బృందం విజయవాడ లో సందడి చేసింది. చిత్రం విజయోత్సవంలో భాగంగా గవర్నర్ పేట లోని ఒక హోటల్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో హీరో సోహెల్, దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సోహెల్ మాట్లాడుతూ ప్రెగ్నెంట్ చిత్రానికి ప్రేక్షకుల నుండి విశేష స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు 9 నెలలపాటు గర్భం ధరించినప్పుడు పడే బాధని ఈ చిత్రం ద్వారా తెలియచేశామని ప్రేక్షుకులు ఎంతగానో ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారని చెప్పారు. అనంతరం దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి, నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈ చిత్రాన్ని విజయవాడ ప్రేక్షుకులు బాగా ఆదరిస్తున్నారని చెప్పారు. ఒక గొప్పదైన కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చామని పేర్కొన్నారు. ఛాలెంజింగ్ క్యారెక్టర్ లో సోహెల్ అద్భుతంగా నటించారని వారు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో నిర్మాత అప్పిరెడ్డి, నటుడు మబ్బుల్ పాల్గొన్నారు.

స్వామిత్ర సర్వే పై సమీక్ష.

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం గ్రామ సచివాలయంలో గురువారం నాడు స్వామిత్వ సర్వే పై సమీక్ష సమావేశాన్ని తాహసిల్దార్ జి .బాలకృష్ణ రెడ్డి, మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల .పిచ్చి రెడ్డి నిర్వహించారు. మండలంలో కనుమూరు,అనుముల్లంక, వినగడప , చెన్నవరం, రాజవరం మరియు గంపలగూడెం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గోగిరెడ్డి. శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న కృతనిశ్చయంతో అర్హత ఉండి లబ్ది అందని వారికి మరో అవకాశం కల్పించడం ద్వారా జిల్లాలో 10,259 మంది లబ్దిదారులకు రూ.12 ,91, 059 వేలు లబ్ది చేకూర్చినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. నవరత్నాలు పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు మంజూరైన మొత్తాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి లోని ఆయన క్యాంప్ కార్యాలయం నుండి ఆయా లబ్ధిదారుల ఖాతాలలో బటన్ నొక్కి జమచేసిన కార్యక్రమంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్, ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాకు మంజూరైన మొత్తం చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా అమలు చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా లబ్దిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి ఈ ద్వైవార్షికంలో ఆర్థిక లబ్ది చేకూర్చినట్లు తెలిపారు. ఇందులో జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా 570 మంది లబ్దిదారులకు రూ.8లక్షల 55 వేలు, ఇబీసీ నేస్తం ద్వారా 380 మంది లబ్దిదారులకు రూ. 58 లక్షల 20 వేలు, జగనన్న చేదోడు ద్వారా 2147 మంది లబ్దిదారులకు రూ.2 కోట్ల 14 లక్షల 70 వేలు, జగనన్న వసతి దీవెన ద్వారా 2064 మంది లబ్దిదారులకు రూ.97 లక్షల 96 వేలు, జగనన్న విద్యా దీవెన ద్వారా 3069 మంది లబ్దిదారులకు రూ.3 కోట్ల 50 లక్షల 12 వేల మొత్తాన్ని ఆయా లబ్దిదారుల ఖాతాలో నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎం.విష్ణువర్ధన్, వీ.శ్రీనివాసరావు కే.రక్షణనిధి, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్‌లు బెల్లం దుర్గ, అవుతు శైలజా రెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, డీఇఓ సీవీ.రేణుక, సోషల్ వెల్ఫేర్ డీడీ విజయభారతి పాల్గొన్నారు.

కొండపల్లి బొమ్మల తయారీ, అమ్మక కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లి బొమ్మల తయారీ మరియు అమ్మక కేంద్రాలను పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుతో కలిసి ప్రారంభించారు. కొండపల్లిలో స్ఫూర్తి పథకం మరియు ఎంపీ నిధులతో సంయుక్తంగా రూ.2,29,50,000తో నూతనంగా నిర్మించిన కొండపల్లి బొమ్మల తయారీ మరియు విక్రయ భవన సముదాయాన్ని గురువారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ, నాలుగువందల సంవత్సరాలుగా తరతరాలుగా కొండపల్లి బొమ్మల తయారీని తమ వృత్తిగా భావించి,నష్టాలను సైతం చవిచూస్తూ ఏనాటికైనా కొండపల్లి బొమ్మలు జీవం పోసుకోవా అని ఎదురుచూస్తున్న, కొండపల్లి బొమ్మల శ్రామికుల కోసం, కొండపల్లి నడిబొడ్డులో తన నిధులు మరియు స్ఫూర్తి పథకం నిధుల ద్వారా నిధులను కేటాయించే విధంగా కృషిచేసి సాధించామన్నారు. ఇది కేవలం నాంది మాత్రమేనని కొండపల్లి బొమ్మలను విదేశాల మార్కెట్లలో సైతం మార్కెటింగ్ చేసే స్థాయికి కొండపల్లి బొమ్మల తయారీదారులను తీసుకువెళ్తానని అన్నారు. ఎప్పుడైనా కొండపల్లి బొమ్మల కళాకారుల కోసం తన ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరుచుకునే ఉంటాయని కళాకారులకు తెలిపారు.

తిరుపతమ్మ సన్నిధిలో రుద్రాక్షస్వామి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారిని అరుణాచలం రుద్రాక్షస్వామి గురువారం దర్శించుకున్నారు. ఆయన శిష్యబృందంతో మరియు రామడుగు నరసింహాచార్యులస్వామితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. రుద్రాక్షస్వామి అరుణాచలంలో వచ్చిన ప్రతి భక్తునికి వసతి, భోజనం సదుపాయానికి భూమిపూజ అలాగే భవన నిర్మాణం చేయుటకు అరుణాచల ధర్మ ప్రచారం చేస్తూ ముందుగా అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని అలాగే ఆలయ అధికారులు పూజారులు రుద్రాక్ష స్వామికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి శ్రీవాణి, నావాబుపేట మాజీ సర్పంచ్ గింజుపల్లి. వాణి. నియోజకవర్గం వైసిపి నాయకులు గింజుపల్లి. శ్రీనివాసరరావు.సమరత సేవా ఫౌండేషన్ వారు అయోధ్య భక్తులు పాల్గొన్నారు.

26న గుప్తాకు జీవిత సాఫల్య పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : మానస సాహిత్య సాంస్కృతిక అకాడమీ 22వ వార్షికోత్సవ వేడుకలలో ఈనెల 26వ తేదీ సాయంత్రం గాంధీనగరం చిట్టూరి హైస్కూల్ ప్రాంగణంలో ధర్మపురుష,వ్యాఖ్యాన కళా శిరోమణి,సేవా తపస్వి డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా కు ప్రదానం చేస్తున్నట్లు అకాడమీ బ్రహ్మానందరావు తెలిపారు. రాజకీయ ప్రముఖులు, నగర ప్రముఖులు, విద్యావేత్తలు పలువురు విచ్చేస్తున్నారని తెలిపారు.